“బద్ర్ (యుధ్ధం) మరియు హుదైబియహ్ (ఒప్పందము) లలో ఎవరైతే పాల్గొన్నాడో అతడు ఎన్నడూ నరకాగ్ని లోనికి ప్రవేశించడు.”

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా పలికినారు: “బద్ర్ (యుధ్ధం) మరియు హుదైబియహ్ (ఒప్పందము) లలో ఎవరైతే పాల్గొన్నాడో అతడు ఎన్నడూ నరకాగ్ని లోనికి ప్రవేశించడు.”
[ప్రామాణికమైన హదీథు] [అహ్మద్ నమోదు చేసినారు మరియు దీని మూలం సహీహ్ ముస్లింలో ఉంది]

ఈ హదీథులో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా తెలియజేస్తున్నారు: హిజ్రీ రెండవ సంవత్సరంలో జరిగిన బదర్ యుద్ధంలో ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) తో కలిసి పోరాడిన లేదా హిజ్రీ ఆరవ సంవత్సరంలో రిద్వాన్ ప్రతిజ్ఞతో కూడిన హుదైబియా ఒప్పందంలో పాల్గొన్న ఎవరైనా నరకంలో ప్రవేశించరని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రకటించారు.

https://www.sunnah.global/hadeeth/te/show/11148